# విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని లక్ష్యాలను సాధించాలి

### విద్యార్థి దశలో వేసుకునే మంచి పునాదులే భవిష్యత్తు విజయాలకు బాటలు.. ఎస్పీ నరసింహ ఐపీఎస్

(సూర్యాపేట జిల్లా)సెప్టెంబర్ 16,ప్రజా న్యూస్ నెట్‌వర్క్,షేక్. అబ్దుల్ రజాక్,జిల్లా ప్రతినిధి : సూర్యాపేటలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన "ఎక్స్‌పర్ట్ టాక్" కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతరం శ్రమించాలని సూచించారు. తమకు లభిస్తున్న అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. సోషల్ మీడియా, సాంకేతిక పరిజ్ఞానాన్ని చెడు అలవాట్లకు కాకుండా చదువు, జ్ఞానం, నైపుణ్యాభివృద్ధి, లక్ష్య సాధనకు ఉపయోగించుకోవాలని సూచించారు. డ్రగ్స్, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండి అపరిచితులకు ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు వివరాలు ఇవ్వవద్దని హెచ్చరించారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరడంతో పాటు సమాజానికి సేవ చేసే మహావృక్షాలుగా ఎదగాలని ఎస్పీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ వెంకటయ్య, పోలీసు అధికారులు, పాఠశాల హెడ్‌మాస్టర్ గోలి పద్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఇంటి నిర్మాణ పనుల్లో ప్రమాదం...

### కార్మికుడి మృతి-రెండో అంతస్తు నుంచి జారిపడటంతో తీవ్ర గాయాలు..

### చికిత్స పొందుతూ మృతి

(నేరేడుచర్ల మండలం) సెప్టెంబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా రెండో అంతస్తు నుంచి జారిపడిన అంతని సావిత్రి (27) తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సెప్టెంబర్ 14న సాయంత్రం స్లాబ్ వేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడటంతో తొలుత మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి, అక్కడి నుంచి నల్లగొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తల్లి అంతని కోటమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శ్రీనగర్ కాలనీలో ఘనంగా లక్ష్మీ గణపతి, శని హోమం

### 19వ వార్డులో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

(హుజూర్‌నగర్ మండలం) సెప్టెంబర్ 16, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :హుజూర్‌నగర్ పట్టణంలోని 19వ వార్డు శ్రీనగర్ కాలనీలో కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్, టీమ్ 19 ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి, శని హోమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా స్థానికులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వల్లపుదాసు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ 19వ వార్డు ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో సంతోషం, శ్రేయస్సు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. హోమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీమ్ 19 అధ్యక్షుడు పొనుగుపాటి సత్యనారాయణ, షేక్ సైదా, శాఖమూరి రవి, విజయ, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు ప్రజలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# నిజమైన ఉద్యమకారులకు తగిన గుర్తింపు లభించాలి

### అనంతగిరి మహిళా విభాగం కన్వీనర్‌గా బచ్చు రాజ్యం నియామకం

(కోదాడ మండలం)సెప్టెంబర్ 16, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి : కోదాడలో జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న నిజమైన ఉద్యమకారులను గుర్తించి తగిన గౌరవం కల్పించాలని కోరారు. ఉద్యమకారుల వివరాల సేకరణకు ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయడం, పోలీస్ రికార్డులు అందించేలా డీజీపీ సీవీ ఆనంద్ చొరవ చూపడం అభినందనీయమన్నారు. అనంతగిరి మండల ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం కన్వీనర్‌గా బచ్చు రాజ్యంను ఎన్నుకుని గుండెపంగు రమేష్ నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏనుగుల ఎల్లేశ్వరరావు, ధరావత్ సైదులు, ఉద్యమకారులు, నాయకులు పాల్గొన్నారు.



# రాములు నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

### -పార్థివదేహానికి నివాళులర్పించిన నాయకులు.. కుటుంబానికి పరామర్శ

(త్రిపురారం మండలం) సెప్టెంబర్ 16, ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :
త్రిపురారం మండలం దొంకతండ గ్రామానికి చెందిన ధనావత్ రాములు నాయక్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన పార్థివదేహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ అనుముల శ్రీనివాస్ రెడ్డి, నిడమనూరు మాజీ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లంపల్లి జానయ్య, కిషన్ నాయక్, ధనావత్ రఘు నాయక్, జయరాం నాయక్, మంగత నాయక్, రాజు నాయక్, సైదా నాయక్, పాండు నాయక్, గ్రామ పెద్దలు సుక్కో నాయక్, లాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.







# అపార్ట్‌మెంట్ సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం

కుత్బుల్లాపూర్. సెప్టెంబర్.16 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి లో గాయత్రి నగర్ ఫేస్-3 లో బాలాజీ డివైన్ అపార్ట్‌మెంట్ నివాసులు పలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని తెలియజేయండంతో అక్కడికి వెళ్లి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి అపార్ట్‌మెంట్ ఎదురుగా పారిశుధ్య సమస్య, వెనుక భాగంలో పిల్లల ఆట స్థలానికి స్థలం, అపార్ట్‌మెంట్ పక్కన భద్రత కోసం హైమాస్ట్ లైట్, అపార్ట్‌మెంట్ ముందు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని నివాసులు కోరడంతో సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి
చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి
ఈ కార్యక్రమం లో పుల్లూరి శ్రీనివాస్ రావు,బోయినిపల్లి సాయికృష్ణ,నవీన్,శ్రవణ్,శ్రీనివాస్,భరత్ కుమార్,దయానంద్ రావు,అభిరామ్,రాజశేఖర్ రెడ్డి,కృష్ణా రెడ్డి,ఎశ్వంత్,శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి పోలీస్ విధులకు ఆటంకం.. వ్యక్తి అరెస్ట్

### బహిరంగ ప్రదేశంలో హంగామా.. నిందితుడికి జుడీషియల్ రిమాండ్



(చివ్వెంల మండలం) సెప్టెంబర్ 16, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధిలోని దూరాజ్‌పల్లి వద్ద మద్యం మత్తులో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన షేక్ మునీర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. డయల్ 100కు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లిన పోలీస్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించడంతో ఎస్ఐ వి. మహేశ్వర్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం మత్తులో హంగామా సృష్టించి ప్రజలకు ఇబ్బందులు కలిగించినా, పోలీసుల విధులకు ఆటంకం కలిగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి తునిలో ఆందోళన

### పే స్కేల్, ప్రమోషన్లు, వారసులకు ఉద్యోగాలపై వీఆర్ఏల సంఘం విజ్ఞప్తి


**తుని, సెప్టెంబర్ 16 ప్రజా న్యూస్ నెట్వర్క్:** వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తునిలో సెప్టెంబర్ 16, 2026 నుంచి వీఆర్ఏలు సహాయ నిరాహార దీక్షలు ప్రారంభించారు. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని వీఆర్ఏల సంఘం నాయకులు కోరారు.
వీఆర్ఏల సంఘం ప్రెసిడెంట్ పలివేలు లచ్చన్న, సీఐటీయూ నాయకులు నక్కెళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ వీఆర్ఏలకు తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం వీఆర్ఏలుగా పనిచేస్తున్న వారందరినీ ఓపెన్ సెలక్షన్ ద్వారా వీఆర్ఏలుగా నియమించాలని పేర్కొన్నారు.అర్హత ఉన్న వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్ కల్పించాలని, వివిధ కారణాలతో ఉద్యోగాల నుంచి తొలగించబడిన వీఆర్ఏల కుటుంబాల్లోని వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు, రెవెన్యూ శాఖకు మధ్య వారధిగా వీఆర్ఏలు పనిచేస్తున్నారని నాయకులు తెలిపారు. వారి సమస్యలపై ప్రభుత్వం చర్చలు జరిపి పరిష్కారం చూపాలని కోరారు.తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన ఆందోళనను కొనసాగిస్తామని వీఆర్ఏల సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఏ నాయకులు ఏలేటి వీర నాగేశ్వరావు, దండ విజయ, రాము శేషమ్మ, కాపర్పు అబ్బులు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.




# పెన్షన్ దరఖాస్తులకు మరో రెండు రోజులు గడువు

### పాయకరావుపేట మండలంలోని 24 సచివాలయాల పరిధిలో 2,313 దరఖాస్తుల నమోదు

**పాయకరావుపేట, సెప్టెంబర్ 16 ప్రజా న్యూస్ నెట్వర్క్:** పాయకరావుపేట మండలంలోని 24 గ్రామ సచివాలయాల పరిధిలో కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నెల 7న ప్రారంభమైన ఈ కార్యక్రమంలో సెప్టెంబర్ 16, బుధవారం నాటికి మొత్తం 2,313 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదైనట్లు అధికారులు తెలిపారు.పెన్షన్ దరఖాస్తుల స్వీకరణకు నిర్ణయించిన గడువును మరో రెండు రోజులు పొడిగించారు. దీంతో ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులు ఉంటే పొడిగించిన గడువులోగా తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో అర్హులైన వారు గడువు ముగిసేలోపు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు తెలిపారు.



# కోదాడ మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

### -ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులు తప్పక హాజరుకావాలి..

### సీఐ చరమంద రాజు, 8 మండలాల ఎస్సైల పిలుపు

(హుజూర్‌నగర్ మండల) సెప్టెంబర్ 16,ప్రజా న్యూస్ నెట్‌వర్క్,షేక్. అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని యువతీ యువకులకు ఈ మెగా జాబ్ మేళా ఒక గొప్ప అవకాశమని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సీఐ చరమంద రాజు, హుజూర్‌నగర్ ఎస్సై చలికంటి నరేష్, రూరల్ ఎస్సై హనుమాన్ నాయక్, నేరేడుచర్ల ఎస్సై గోపాల్ రెడ్డి, పాలకీడు ఎస్సై కోటేష్, గరిడేపల్లి ఎస్సై శ్రీకాంత్, మట్టంపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్, మేళ్లచెరువు ఎస్సై నవీన్ కుమార్, చింతలపాలెం ఎస్సై పరమేష్ కోరారు. ఈనెల 19న కోదాడలోని సీసీ రెడ్డి కళాశాలలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాలో వివిధ రంగాలకు చెందిన సంస్థలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నందున అర్హత ఉన్న యువతీ యువకులు ఆలస్యం చేయకుండా పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు




# 22-ఏ భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

### పేదల భూములకు తాళం వేస్తారా? టీడీపీ నేతల ప్రశ్న

### కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన టీడీపీ నాయకులు

(సూర్యాపేట జిల్లా) సెప్టెంబర్ 16,ప్రజా న్యూస్ నెట్‌వర్క్,షేక్. అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి : సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట 22-ఏ నిషేధిత భూములు, భూదాన్, సీలింగ్, మిగులు భూముల సమస్యలకు పరిష్కారం కోరుతూ టీడీపీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ తేజస్ నందలాల్‌కు వినతిపత్రం అందజేశారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ 22-ఏ జాబితాలో ఉన్న భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, తప్పుగా నమోదైన భూములను జాబితా నుంచి తొలగించేందుకు సరళమైన విధానం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సర్వే నంబర్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన పేదలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సూర్యాపేట, హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వినాయక చవితి వేళ వర్షాలతో రైతుల్లో ఆనందం

## -వినాయకుడే మమ్మల్ని కాపాడాడు అంటూ రైతుల సంబరాలు

ఎల్కతుర్తి మండలం సెప్టెంబర్ 16 ప్రజా న్యూస్ నెట్వర్క్: వల్లభాపూర్ లో వినాయక చవితి పండుగ రోజున వర్షాలు కురవడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది సోమవారం, మంగళవారం కురిసిన వర్షాలతో పంటలకు ఊరట లభించిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వినాయక చవితి రోజున వర్షాలు కురవడాన్ని గణనాథుడి ఆశీస్సులుగా భావిస్తూ రైతులు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు

వినాయకుడే మమ్మల్ని రైతులను కాపాడాడు పంటలు ఎండిపోతున్న సమయంలో వర్షం కురిపించి మాకు ప్రాణం పోశాడు అని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారుమేము భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజిస్తున్నాం మా మొక్కులు విని స్వామి వర్షాలు కురిపించాడు ఈ వర్షాలతో మా పంటలు నిలబడతాయనే నమ్మకం వచ్చింది అని రైతులు పేర్కొన్నారు

ఇంకా మంచి వర్షాలు కురవాలి చెరువులు కుంటలు నిండాలి మా పొలాల్లో మంచి పంటలు పండాలి" అని రైతులు గణనాథుడిని వేడుకుంటున్నారు

వినాయకుడిపై మాకు ఎంతో నమ్మకం ఉంది ఈ పంటను గట్టెక్కించి రైతులను ఆదుకుంటాడనే విశ్వాసం మాలో ఉంది అని పలువురు రైతులు అన్నారు

వినాయక మండపాల వద్ద రైతులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వినాయక స్వామీ మమ్మల్ని రైతులను కాపాడండి మా పంటలను కాపాడండి స్వామీ మంచి వర్షాలు కురిపించండి అంటూ నినాదాలు చేస్తున్నారు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండితే రైతుల కుటుంబాల్లో ఆనందం నెలకొంటుంది మా కష్టాలు తొలగిపోవాలని వినాయకుడిని కోరుకుంటున్నాం అని రైతులు తెలిపారు

ఈ నవరాత్రి ఉత్సవాల సమయంలో మరిన్ని వర్షాలు కురవాలి రైతులకు మంచి దిగుబడులు రావాలి



గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలి అని భక్తులు ప్రార్థిస్తున్నారు

వినాయక చవితి రోజున వర్షాలు కురవడంతో రైతులు ఆనందోత్సాహాలతో నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొంటున్నారు గణనాథుడి కరుణతో ఈ ఏడాది పంటలు సమృద్ధిగా పండాలని రైతుల జీవితాల్లో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నారు

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగం పై కుట్ర చేస్తున్న హమారా ప్రసాద్ పై దేశ ద్రోహం కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలి .

### -హమార ప్రసాద్ వ్రాసిన "కల్పిత నాయకుడు"అనే పుస్తకాన్ని అడ్డుకుంటామని - అంబేద్కర్ సంఘాల హెచ్చరిక .

ఎల్కతుర్తి మండలం సెప్టెంబర్ 16 ప్రజా న్యూస్ నెట్వర్క్: బుధవారం రోజున ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరుల సమావేశంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు గొర్రె థామస్ మాట్లాడుతూ మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసినటువంటి రాజ్యాంగంపై మనువాదం ముసుగులో కుట్ర చేస్తున్న హమారా ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలని, అంబేద్కర్ ను "కల్పిత నాయకుడు "అని వ్రాసినటువంటి పుస్తకాన్ని పూర్తిగా నిషేదించాలని అంబేద్కర్ తన కుటుంబాన్ని తన జీవితాన్ని సర్వం త్యాగం చేసి అశేష భారత ప్రజానీకం కోసం ఎన్నో విదేశీ రాజ్యాంగాలు చదివి మన దేశానికి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందించిన గొప్ప మహానుభావుడని అన్నారు ఈ దేశంలో ఎన్నో సంవత్సరాల నుండి అంటరానితనం అస్పృశ్యత, కుల వివక్ష కొనసాగుతుందని ఆర్థిక అసమానలతో పేద బడుగు బలహీన వర్గాలు నిత్యము కొట్టుమిట్టాడుతున్నాయని అలాంటి సందర్భంలో మన దేశానికి ఒక గొప్ప ప్రజాస్వామ్య రాజ్యాంగం కావాలని ప్రజల చేత ప్రజల కొరకు ప్రజల ద్వారా గొప్ప రాజ్యాంగం అని అది మన రాజ్యాంగ పీఠికలో మొదటి పేజీలోనే ఉంటుందని ప్రాథమిక హక్కులు, బాధ్యతల తో పాటు 448 ఆర్టికల్స్ ఉన్నాయని

ఇంత గొప్పగా రూపొందించిన భారత రాజ్యాంగం అంబేద్కర్ రాయలేదు అని చెబుతున్న హమార ప్రసాద్ ఏ ఆర్టికల్ ఎవరు రాశారో వారి పేరుతో సహా నువ్వే చెప్పాలని డిమాండ్ చేశారు

ఒక గొప్ప మహోన్నతమైన వ్యక్తిపై ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయడాన్ని భారత సమాజం తీవ్రంగా ఖండిస్తుందని త్వరలోనే నీకు తగిన గుణపాఠం చెబుతారని మండిపడ్డారు.

ఓ హమార ప్రసాద్ నువ్వు మనువాద బిస్కెట్ల కోసం గేటు కాడ మొరిగే కుక్క వని ప్రజలు భావిస్తున్నారని నువ్వు కాదు కదా నీ వెనకాల ఉండి నిన్ను ప్రోత్సహిస్తూ నీ ద్వారా మనవాద సిద్ధాంతాన్ని ఉసి కొలుపుతు సమాజం లో అల్లర్లు, ఆశాంతి సృష్టిస్తున్న మనువాదులారా ఇప్పటికైనా మీ తప్పులు తెలుసుకొని అంబేద్కర్ ముందు సాష్టంగ నమస్కారం చేసి తప్పు క్షమించమని అడగాల్సిన అవసరం ఉందని,ఈ సందర్భంగా గుర్తు చేశారు

కారంచేడు,చుండూరు అంతకుముందు కంచికచర్ల దాడులు,హిందూ ఆలయం లోకి ప్రవేశం లేకుండా ప్రేమ పెళ్లిలలో ఇండ్లు కూల్చడాలు,పరువు హత్యలు,దళితులపై దాడులు చేసి అమానవీయంగా చంపిన సంఘటనలు వాటిపై స్పందించలేవు కానీ సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేసినటువంటి అంబేద్కర్ పైన ఆయన వ్రాసిన రాజ్యాంగంపై అసత్య ప్రచారాలు చేయడంలో నీ అంతర్యం ఏమిటని ప్రశ్నించారు మొన్నటికి మొన్న తాతా మధు (ఎమ్మెల్సీ) అనే వ్యక్తి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు, ఆ తర్వాత మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద దళితులు అడుగుపెట్టారని వివక్షతో పసుపు నీళ్లతో కడగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంతమంది అగ్రకుల నాయకులు ఓట్లు వేస్తే కెసిఆర్ గెలిచాడో చెప్పాలని. దళిత ఓట్లతో గెలిచిన కేసీఆర్



దళితులపై వివక్ష చూపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లలో కీలక పదవుల్లో ఉన్న నాయకుల్లారా మీరు రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారానే ఎన్నిక కాబడి ప్రభుత్వాలలో కొనసాగుతున్నారు ఇప్పటికైనా మీరు ప్రభుత్వ యంత్రాంగంలో కొనసాగుతూ రాజ్యాంగ ఫలాలను పొందుతున్న మీరు హమారా ప్రసాద్ అనే వ్యక్తి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించాలి లేనిపక్షంలో మిమ్మల్ని కూడా రాజ్యాంగ వ్యతిరేకులు అని చెప్పుకోవాల్సిన దుస్థితి వస్తుందని అన్నారు

రాబోయే రోజులలో అంబేద్కర్ సంఘాలను బలోపేతం చేయుటకు గ్రామాల వారీగా మండలాల వారిగా కమిటీలు వేసి దళిత బహుజనుల ను చైతన్య పరిచి అందరికి సమాన అవకాశాలు కలగజేయుటలో మా వంతు పాత్ర మేము పోషిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పెంద్యాల సుదర్శన్ అంబాల ఆర్య రాజ్ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు అంబాల ఆనందం అంబేద్కర్ వాదులు బొంకూరి రాజీవ్ గాంధీ శనిగరం రమేష్ శనిగరపు వంశీ తదితరులు పాల్గొన్నారు

# వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం

### - జీవీఎంసీ ఎన్నికలకు సౌత్ వైసిపి సంసిద్ధం...

విశాఖపట్నం సెప్టెంబర్ 16 : ప్రజా న్యూస్ నెట్వర్క్ , విశాఖపట్నం, స్టాఫ్ రిపోర్టర్, పి.ఎమ్. నాయుడు. జీవీఎంసీ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు దూకుడు పెంచాయి. మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్సీపీ సమన్వయకర్త, సౌత్ నియోజకవర్గ బలమైన నేత వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో సౌత్ వైసీపీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్ ఛార్జ్ లు, బూత్ కమిటీ సభ్యులతో ఆశీలమెట్ట కార్యాలయంలో బుధవారం విస్తృతస్థాయి సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ... గత జీవీఎంసీ కౌన్సిల్ లో సౌత్ నుంచి వైసీపీకి బలమైన పట్టు ఉందని, ఇటీవల కొంతమంది కార్పొరేటర్లు పార్టీ మారినా, సౌత్ లో వైసీపీ క్యాడర్ ఇంకా చెక్కుచెదరలేదని ధీమా వ్యక్తం చేశారు. రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో సౌత్ లోని 20కి పైగా వార్డుల్లో వైసీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి వార్డులో ఇంటింటికి వెళ్లి గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. బూత్ లెవల్ లో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. టీడీపీ-జనసేన కూటమి అధికారంలో ఉన్న నేపథ్యంలో ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను సొమ్ము చేసుకోవాలని,

ఈ సమావేశానికి స్టేట్ జాయింట్ సెక్రటరీ లింగం



శ్రీను,ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్లు జిల్లా మున్సిపల్ విభాగం ప్రెసిడెంట్ కోడిగుడ్డల పూర్ణిమ శ్రీధర్, తోట పద్మావతి, వార్డు అధ్యక్షులు నీలపు సర్వేశ్వరరెడ్డి, పీతల వాసు,దస్మాంతుల మాణిక్యాల రావు, పిన్నింట్ల రాజారెడ్డి,ఆలుపున కనకరెడ్డి, గురజారపు రవి, ముజీబ్ ఖాన్, కోడిగుడ్ల శ్రీధర్, భీశెట్టి ప్రసాద్,మాజీ కార్పొరేటర్ పచ్చిపల్లి రాము, పద్మనాభం అమ్మాజీ, హేమలత, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయ్ డేవిడ్ రాజు,జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు, జిల్లా సెక్రటరీ అభిరెడ్డి అది విష్ణు,స్టేట్ నాయాకులు లండ రమణ,దశమంతులు చిన్ని,సలాది భాను, షబీర బేగం,ఈతలపాక విజయభాస్కర్, వేలంగిని రావు, జిల్లా అనుబంధ సంఘాలు ప్రెసిడెంట్లు సనపల రవీంద్ర,వడ్డది దిలీప్, సకల భక్తుల ప్రసాద్, జిల్లా అనుబంధ సంఘాల ఉపాధ్యక్షులు,సౌత్ అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు, జిల్లా అనుబంధ సంఘాలు, వార్డ్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, దక్షిణ వైసిపి సీనియర్ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దక్షిణ వైసిపి మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రవి ఆకస్మిక తనిఖీ



ఎల్కతుర్తి సెప్టెంబర్ 16 (ప్రజా న్యూస్ నెట్వర్క్):హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అదనపు కలెక్టర్ రవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి అక్కడ నిర్వహిస్తున్న ఫైళ్లను తనిఖీ చేశారుపెండింగ్లో ఉన్న ఫైళ్లు కార్యాలయ నిర్వహణ ప్రజలకు అందుతున్న సేవలపై అదనపు కలెక్టర్ రవి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు రికార్డులు దస్త్రాలను పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారుప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించినట్లు సమాచారం విధి నిర్వహణలో తహసీల్దార్ ప్రసాద్ రావు డిప్యూటీ తహశీల్దార్ రమేష్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# బీఆర్ఎస్ వైఫల్యం జోగిపేటకు మళ్లీ పూర్వ వైభవం..

సంగారెడ్డి మండలం ప్రజా న్యూస్ నెట్వర్క్ సెప్టెంబర్ 16

అందోల్--జోగిపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి నిర్లక్ష్యంతో జోగిపేట పట్టణం వ్యాపార ప్రాభవాన్ని కోల్పోయిందన్నారు. ఎన్హెచ్-161 బైపాస్ కారణంగా పట్టణంలో రాకపోకలు, వ్యాపార కార్యకలాపాలు తగ్గాయని తెలిపారు.





ప్రస్తుతం మంత్రి దామోదర రాజనరసింహ ఆలోచనతో సంగారెడ్డి--మెదక్ జిల్లాలను కలుపుతూ మంజీరా నదిపై రూ. 80 కోట్లతో వంతెనతో కూడిన రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని పేర్కొన్నారు. అజ్జమర్రి హైలెవెల్ బ్రిడ్జి పూర్తయితే సుమారు 20 గ్రామాలకు జోగిపేటతో రాకపోకలు మెరుగుపడి, పట్టణంలో వ్యాపార కార్యకలాపాలకు ఊతం లభించే అవకాశం ఉందన్నారు.జోగిపేటకు మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చిట్టిబాబు తెలిపారు.

# కానిస్టేబుల్ ఉచిత శిక్షణతో నిరుద్యోగులకు ఉపయోగం

(సంగారెడ్డి మండలం) ప్రజా న్యూస్ నెట్వర్క్ సెప్టెంబర్ 16

నిరుద్యోగ యువకులకు ఉచితంగా కానిస్టేబుల్ ఫిసికల్ శిక్షణ (రన్నింగ్, హై జంప్, జాలింగ్ త్రో )అందిస్తున్న తెలంగాణ మేజర్ అకాడమీ వ్యవస్థాపకుడు ఏ. ఆర్.కానిస్టేబుల్ ప్రేమ్ చంద్ ను తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ అధ్యక్షుడు బంగారు కృష్ణ సన్మానం చేశారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్ లో నిరుద్యోగ యువకులు శిక్షణ పొందుతున్న కేంద్రాన్ని బంగారు కృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా బంగారు కృష్ణ మాట్లాడుతూ కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రైవేట్ కోచింగ్ సెంటర్ లో ఫిసికల్ కోచింగ్ తీసుకోలేని వారు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు..నిరుద్యోగులు అనుభవం ఉన్న సీనియర్ శిక్షకుడు ప్రేమ్ చంద్ సమక్షంలో క్రమశిక్షణ, అకింతభావం, పట్టుదలతో శిక్షణ పొందితే విజయం సాధిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ జిల్లా కార్యదర్శి చింతల సాయి కుమార్, భాను ప్రసాద్, అంజన్ కుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కొలన్ సులోచన మృతికి మైనాంపల్లి హన్మంత్ రావు సంతాపం

కుత్బుల్లాపూర్. సెప్టెంబర్.16 ప్రజా న్యూస్ నెట్వర్క్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాతృమూర్తి, కీ.శే. కొలన్ సులోచన ఈ నెల 9 వ తేదీన అకాల మరణం చెందడంతో, ఈరోజు ఆయన నివాసానికి పలువురు ప్రముఖులు విచ్చేసి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా మల్కాజగిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హన్మంత్ రావు కొలన్ హన్మంత్ రెడ్డి ని పరామర్శించి, సులోచనమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.





సులోచన గారి మృతి పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారుఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని నియోజకవర్గ పరిధిలోని పలువురు వినాయక చవితి పూజా కార్యక్రమాలకు

కుత్బుల్లాపూర్. సెప్టెంబర్.16 ప్రజా న్యూస్ నెట్వర్క్

ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరుతూ ఆహ్వానించారు

ఈ మేరకు బుధవారం షాపూర్ నగర్లోని ఆయన నివాసంలో పలువురు వినాయక మండపాల కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికలను అందజేశారు...

ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

